March 09, 2018

**ఆర్బీఐ 'విజిటింగ్ ఫెలో కార్యక్రమ ప్రకటన' ను వెల్లడించింది**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ విదేశీ కేంద్రీయ బ్యాంకులు, అంతర్జాతీయ సంస్థలు, విదేశీ విశ్వవిద్యాలయాలు మరియు ఇతర విదేశీ పరిశోధన సంస్థలలోని నిపుణుల కోసం 'ఆర్బీఐ విజిటింగ్ ఫెలో కార్యక్రమ ప్రకటన' ను వెల్లడించింది. ఈ కార్యక్రమ ప్రకటన లోని కీలక అంశాలు అనుబంధించబడినవి.ఆసక్తిగల అభ్యర్థులు వారి CV మరియు పరిశోధన ప్రతిపాదనతో ఈ-మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చును.

జోస్ జె. కట్టూర్

పత్రికా ప్రకటన: 2017-2018/2413

చీఫ్ జనరల్ మేనేజర్

**అనుబంధం (అనెక్స్)**

**'ఆర్బీఐ విజిటింగ్ ఫెలో కార్యక్రమం'**

(i) విజిటింగ్ ఫెలో అభ్యర్థి గుర్తింపుపొందిన విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్ లేదా ఫైనాన్స్ లో పీహెచ్డీ డిగ్రీ ని పొందియుండాలి మరియు ఉల్లేఖించబడిన పరిశోధన పత్రికల ప్రచురణ గత చరిత్ర తో మూడు సంవత్సరాల ఆదర్శవంతమైన విదేశీ రీసెర్చ్ అనుభవం కలిగియుండాలి.

(ii) ఈ భావితరం విజిటింగ్ ఫెలో అభ్యర్థులు వెయ్యి (1000) పదాల లోపులో వారి పరిశోధన ప్రతిపాదనను మరియు వివరణాత్మకమైన CV ను పంపించాల్సియుంటుంది.

(iii) ఎంపిక అనేది CV, రికమండేషన్ లెటర్స్ మరియు పరిశోధన ప్రతిపాదన స్వభావంల ఉమ్మడి మూల్యాంకనం మీద ఆధారపడిఉంటుంది. షార్ట్-లిస్ట్ చేయబడిన విజిటింగ్ ఫెలో అభ్యర్థుల ను, అవసరమైతే, వీడియో కాన్ఫరెన్సింగ్/కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేయవచ్చును.

(iv) సఫలమైన విజిటింగ్ ఫెలో అభ్యర్థి తన ప్రాజెక్ట్ ను స్థూలఆర్థిక భావిసూచన మరియు విశ్లేషణ; ద్రవ్య విధానం; బ్యాంకింగ్/ఫైనాన్షియల్ మధ్యవర్తిత్వం; ఫైనాన్షియల్ స్టెబిలిటీ; ఇంకా భారత సాంగత్య ఇతర స్థూల మరియు వ్యవస్థీ కృత విషయాలు మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థల విషయాల మీద సొంతంగా గాని ఆర్బీఐ ప్రధాన కార్యాలయంలోని పరిశోధకులతో ఉమ్మడిగా గాని పూర్తిచేయగాలగాలి.

(v) ఈ సందర్భంగా ముంబాయి లో ఉండేందుకుగాను సరైన వసతి సౌకర్యం, ఎకానమీ క్లాస్ లో విమానంలో తిరుగుప్రయాణ ఛార్జీ, పర్-డయం లివింగ్ అలవెన్సులను ఆర్బీఐ

సమకూరుస్తుంది. ప్రాజెక్ట్ ను సఫలవంతంగా పూర్తిచేసిన పిదప గౌరవ భృతి (honorarium) ఇవ్వబడుతుంది.

(vi) విజిటింగ్ ఫెలో అభ్యర్థులు ఈ ప్రాజెక్ట్ ను రెండు మూడు నెలలలోపు పూర్తికాలం ముంబాయి లోనే ఉండనవసరంలేకుండా పూర్తిచేయగలగాలి. వారు కనీసం సగం అవధిని రెండు పర్యాలయాలకు మించకుండా ముంబాయి లోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో గడపాల్సియుంటుంది.

(vii) ప్రాజెక్ట్ పూర్తిచేసిన పిదప, విజిటింగ్ ఫెలో అభ్యర్థి వారి పరిశోధనను భారతీయ రిజర్వ్ బ్యాంకునందు ఒక సెమినార్ రూపేణ ప్రవేశపెట్టాలి. ఈ పరిశోధన RBI వర్కింగ్ పేపర్ లో, తుదకు Reserve Bank of India Occasional Papers లోను ప్రచురిపబడుతుంది.

(viii) ఒక ఆర్థిక సంవత్సరంలో (జులై-జూన్) నలుగురు విజిటింగ్ ఫెలో అభ్యర్థుల వరకు పరిగణించవచ్చు. ఆర్బీఐ, వారి అభీష్టం మేరకు, ఒక్కో సంవత్సరంలో ఈ విజిటింగ్ ఫెలో అభ్యర్థుల సంఖ్యలో మార్పునుచేయవచ్చు.

(ix) ఈ ఆర్బీఐ విజిటింగ్ ఫెలో కార్యక్రమం అప్లికేషణ్లు సంవత్సరం పొడుగునా రిసీవ్ చేసుకోబడతాయి మరియు కార్యక్రమ షెడ్యూల్ ను పరస్పర సౌలభ్యం మేరకు పరిణతంచేసుకోవచ్చు. అప్లికేషన్ ను CV మరియు పరిశోధన ప్రతిపాదన లతో ఈ-మెయిల్ ద్వారా పంపవచ్చును.